## పురుషులకు ప్రత్యేకం

# ఓ-చీర ఆత్మకథ!

– 'స్వామి చిత్రానంద'

నా జన్మస్థలం తూర్పుగోదావరిజిల్లా బండార్లంక. నాకు జన్మనిచ్చినది పిచ్చుక నాగమల్లయ్య, వారి సతీమణి భ్రమరాంబగార్లే.

నేనుగాక నా తర్వాత నా తోబుట్టువులు అయిదు గురు వున్నారు. తమ షావుకారు ఆజ్ఞ ప్రకారం ఆ దంపతులు పేకలో నూలురంగు మార్చడం చేత మా చెల్లెళ్ల రంగు మారిపోయింది. లేకపోతే, వాళ్లు కూడా నాలాగా తెల్లగా వుండేవారు.

ఆ దంపతులు ఒకరి తర్వాత ఒకరు పగలూ, రాత్రీ, నేస్తూ నన్నూ మా చెల్లెళ్లనూ తయారుచేసి, మడతపెట్టి, షావుకారు దగ్గరకు తీసుకెళ్లి, నాన్న గారికి రావలసిన మజూరీ తీసుకుని, మళ్లీ చీరలు నేయడానికి నూలు తీసుకువెళ్లిపోయారు.

మా నాన్నగారు తెచ్చిన మా ఆరుగురినీ షావుకారు పరీక్షగా చూసి, నాణ్యత ఏమీ తగ్గలేదనే తృప్తితో మమ్మల్ని అందర్నీ, ఆయన దుకాణంలో కర్ర బీరువాలో పెట్టేరు. దానికి అద్దాల తలుపులు వుండడం చేత, ఆ రోడ్డున వచ్చేపోయే వారిని మేం చూస్తూ వుండేవాళ్లం. కొందరు మాత్రం అప్పుడప్పుడు వచ్చి మమ్మల్ని చూసి వెళ్లిపోతూ వుండేవారు.

ఇలా ఒక నెల గడిచిన తర్వాత, రాజమండ్రి నించి ఓ. పెద్దషావుకారు వచ్చి మా ఆరుగురినీగాక, మరో రెండు వందల మందీ కావాలన్నారు. ఆయన రాజమండ్రిలో ఓ పెద్దషాపు ప్రారంభం చేయబోతు న్నారట! మా షావుకారు మమ్మల్ని ఆయనతో పంపడానికి అంగీకరించారు. చాలా నెలలుగా కదలకుండా పడివున్న మా వాళ్లందరికీ కదిలే యోగం – అందులోను బస్తీలో వుండేయోగం వచ్చింది. మా షావుకారుకీ యోగం బాగుంది. అన్ని చీరలూ ఒక్కసారి అమ్ముడై పోయాయి. నగదు చేతికి వచ్చేసింది. అంతకన్న ఏ షావుకారుకు మాత్రం ఏం కావాలి?

మమ్మల్ని అందర్నీ పెద్దపెద్ద మూటలుగా కట్టి, బస్సుటాపు మీద పడేశారు–నిర్దాక్షిణ్యంగా. ఒకటే ఎండ, మావూరు నించి రాజమండ్రి దాకా ఎండలో ప్రయాణం. బస్సులో పోతూ, నేను రోడ్డు పక్కనే వున్న మా అమ్మ, నాన్నల ఇల్లు చూశాను బాధగా. పుట్టిన ఇల్లు, వున్న వూరు వదిలి పోతున్నందుకు బాధగానే వుంది. అయినా తప్పదు కదా! మా వూరు పేరు నిలబెట్టగల పెద్దషాపుకి వెళ్లబోతున్నానన్న ఆనందంతో రాజమండ్రి చేరాను.

ఆ షాపులోకి తీసుకెళ్లగానే మమ్మల్నందర్నీ మూటల్లోంచి తీసి, మా అందరికీ పేర్లు మార్చి ఖరీదులు మార్చి, చీటీలు తగిలించి బీరువాల్లో పెట్టారు. ఆ షాపు ఎంతో చల్లగా వుంది. ప్రయాణం బడలిక అంతా తీరిపోయింది. మమ్మల్ని అందర్నీ చక్కగా సర్దేసి, వీధి తలుపులు మూసేసి, తాళాలు బిగించి యజమాని వెళ్లిపోయారు!

మర్నాడే షాపు ప్రారంభం!

చాలా కోలాహలంగా వుంది. రంగురంగుల తోరణాలు, మంగళ వాద్యాలు, వచ్చేజనం పోయే జనం. ఆ షాపు 'ప్రారంభం' ఒక మాజీ తారామణి గారు చేస్తారట! తెరచివున్న ఆ షాపును ఆమెగారు తెరిచిం తర్వాతనే అంతా లోపలకు వెళ్లాలిట! ఆమె రాకకోసం అంతా ఎదురు చూస్తున్నారు.

కాస్సేపటికి ఆమె వచ్చింది.

జనం చప్పట్లు–

ఆమె వేదిక ఎక్కి వుపన్యాసం ప్రారంభించింది.

"నాకు చేనేత వస్త్రాలు అంటే చాలా ఇష్టం. నేను నాయికగా నటించినప్పుడు ఒక చిత్రంలో – పేరు గుర్తురావడంలేదు. అన్నీ నేత చీరలే ధరించాను. పాత్ర స్వభావం అలాంటిదన్న మాట! సుమారు ఏభై చీరలుంటాయి. చిత్రం పూర్తయిం తర్వాత అవన్నీ నాకు కావాలని, నిర్మాతలను అడిగి తీసుకుని, మా పనివాళ్లందరికీ వుచితంగా పంచిపెట్టాను. నాకు చేనేత చీరలంటే, అంత ఇష్టం అన్నమాట! ఈనాడు కూడా నన్ను ఈ 'చేనేత వస్త్రాలయ'ను ప్రారంభించమని కోరినప్పుడు నేను కాదనలేకపోయానూ అంటే నాకు చేనేతవస్త్రాల మీద వున్న అభిమానమే కారణం అన్నమాట! నా వుపన్యాసంతో మిమ్మల్ని విసిగించ దల్చుకోలేదు. మీలో చాలామంది లోపలకు వెళ్లి, బట్టలు కొనుక్కోవలసిన కార్యక్రమం వుంది. మీకు ఈరోజు బోనస్ ప్రకటించడం ముదావహం–" అని తెరచివున్న ద్వారానికి అడ్డంగా కట్టిన సిల్కు రిబ్బను కత్తిరించింది ఆమె.

లోపువి చాలు." అంటూ ఆమె కొన్ని చీరలు తీసుకుంది. వాటిలో నేను కూడా వున్నాను.

వాటన్నిటినీ ఓ కుర్రాడు తీసుకెళ్లి, బిల్లు రాయించి, సంచుల్లో పెట్టాడు. ఆమె వచ్చి డబ్బు యిచ్చేసింది.

మేము వున్న ఆ సంచులన్నీ ఆ కుర్రాడు తీసుకొచ్చి ఆమె కారు వెనకాల పెట్టాడు. ఆమె కారులోకి వెళ్లబో తూంటే, ఆమెకు వంగి నమస్కారం పెట్టాడు. ఆమె ఆ కుర్రాడికి రెండు రూపాయలిచ్చి కార్లో కూచుంది.

కారు బయల్దేరింది. వేరుగా గోదావరి గట్టున పోయింది. కొన్ని మలుపులు తిరిగిన తర్వాత ఓ పెద్ద బంగళా ముందు ఆగింది. నౌకర్లు వచ్చి కారు తలుపు తీశారు. ఆమె లోపలకు వెళ్లింది. మమ్మల్ని కార్లోనే వదిలేసింది. ఆ తర్వాత నౌకర్లు వచ్చి మమ్మల్ని లోపలకు తీసుకెళ్లారు.

ఆ రాత్రి మమ్మల్ని అందరినీ ఓ చాపమీద పరిచారు. మాపైనవున్న ఖరీదు తెలిపే చీటీలు తీసేశారు. వేరే కాగితం ముక్కలు తగిలించారు. ఆ కాగితం ముక్కల మీద ఆ చీర ఎవరికి ఇవ్వాలో వారి పేర్లు రాశారు. నా చీటీమీద 'లక్ష్మి, భువనేశ్వర్' అని రాశారు.

ఆ మర్నాడు రాత్రే పెళ్లి. చాలా బాగా జరిగిందట! మాకు తెలియదు. మమ్మల్ని ఓ గదిలో పందిరి మంచం కింద వున్న పెట్టెలో దాచేశారుగా! పెళ్లయిన మర్నాడు మధ్యాహ్నం నించీ బంధువులు వెళ్లిపో తున్నారు. ఆ చీరలు పంచి పెడుతున్నారు. నన్ను తీసి ఆ లక్ష్మిగారికి ఇచ్చారు.

జనం చప్పట్లు కొట్టారు. ఆమె వయ్యారంగా లోపలకు కదిలింది.

ఆ తర్వాత జనం గోలగోలగా లోపలకు వచ్చారు. మమ్మల్ని తీసుకు వెళ్తారేమో అనుకున్నాం. అంతా వచ్చి మడతలు విప్పి, అటు తిప్పి, ఇటుతిప్పి మమ్మల్ని చూసేవారు! కొందరు మమ్మల్ని వారి మీద వేసుకుని, అద్దంలో తమ అందాన్ని చూసుకుని ఆనందించేవారు. ఆ ఆనందం అంతటితో సరి. మమ్మల్ని తీసుకు వెళ్లేవారు లేరు. చల్లగా వుండే ఆ షాపులో అలాగే కాలక్షేపం చేశాను.

కొన్నాళ్ల తర్వాత ఒకామె పెద్దకారులో దిగింది. ఆమె బెనారస్ చీర కట్టుకుంది. కళ్లకి జోడు, చేతిలో పెద్దసంచీ, ఆమె వరస చూస్తే మమ్మల్ని తీసుకువెళ్లదు– అన్నీ ఖరీదైన చీరలే కొంటుంది అనుకున్నాం. అమ్మే వాళ్లు కూడా ఆమెను చూడగానే 'రండమ్మ! రండి! ఇటు రండి' అంటూ తమ వైపుకు స్వాగతం చెప్పారు. కొంతమంది ఖరీదైన చీరలు ఆమె ముందుకు విసిరారు.

"నాకివేమీ ఒద్దు. నాకు 'పెట్టుడు చీరలు' కావాలి. 'కట్టుడు చీరలు కాదు' అని మేము వున్న బీరువాల వైపు వచ్చింది.

"ఆ వరసలో వున్నవన్నీ యివ్వండి. నాకు ముప్పైచీరలు కావాలి. మా పెద్దమ్మాయి పెళ్లి, వచ్చిన బంధువులకి పెట్టాలి. వాళ్ల అంతస్తుకి ఇవి చాలు. పెద్ద పెద్ద ఖరీదులవి పెట్టక్కర్లేదు. వందా, వంద ఏభై

ఆవిడ ఆ చీర తీసుకుని చేతి సంచీలో పెట్టు కుంటూ–

"ఎందుకే ఇప్పుడివన్నీనూ? అసలే ఖర్చులో వున్నారు–" అంది.

ఆమెను వాళ్ల కారులోనే రైలు స్టేషన్‌కి పంపించారు. నేను మాత్రం ఆవిడ చేతి సంచీలోనే వున్నాను.

మర్నాడు మేము భువనేశ్వర్ చేరాం. ఆమె నన్ను తీసి చూసింది.

"దీన్ని ఎవరు కట్టుకుంటారు? మరీ ముతక, ఏదో ఇచ్చాం అన్న పేరుకు ఇచ్చారు?" అంటూ నన్ను తీసి బీరువాలో వున్న ఆమె చీరలకింద పెట్టింది.

ఆ మాటలు విన్న ఆమెభర్త–

"పోన్లే – ఈవెలాఖర్న మా తమ్ముడు అత్తగారు ఒస్తోందిగా – ఆవిడకిచ్చేస్తే సరి"అన్నారు.

"అబ్బ! ఎన్నాళ్లకి మంచి అయిడియా చెప్పా రండీ?" అని ఆమె మెచ్చుకుంది.

"మనం ఎప్పుడూ మంచి అయిడియాలే చెబుతాం. కాని, తమరు ఒప్పుకున్నవే 'మంచివి' అవు తున్నాయి–"

"సర్లెండి" అని ఆమె లోపలకు వెళ్లిపోయింది.

• • •

వస్తుందనుకున్న "ఆ తమ్ముడు అత్తగారు" వస్తానన్న రోజుకే వచ్చింది. నాలుగు రోజులుండి వెళ్లిపోతోంది. ఆమె దగ్గరకు వచ్చింది ఆ ఇల్లాలు.

"ఉండండి - పిన్నీ!" అని లోపలకు వెళ్లి నన్ను తీసుకువచ్చి, ఆమెకు బొట్టు పెట్టి, తమలపాకులూ వక్కలూ, అరటిపళ్లూ, నా పై పెట్టి ఆమె చేతిలో పెట్టింది.

"నీ అభిమానమే అభిమానమమ్మా - సొంత పిన్నిలాగా చూసుకున్నావు నే వున్న నాలుగు రోజులూను. ఈసారి సెలవులకి మీరు హైద్రాబాదు రావాలి. ఎక్కడా వుండకూడదు. మా ఇంట్లోనే మకాం. ఆ! ఇప్పుడే చెప్పేస్తున్నాను... మీరు ఏ రైలుకి వస్తారో ముందుగా రాస్తే, మీ బాబాయ్‌గారిని స్టేషన్‌కి పంపుతాను." అని ఆమె నన్ను తన పెట్టెలో పెట్టుకుంది. పళ్లూ, తమలపాకులూ చేతి సంచీలో కూరుకుంది.

మమ్మల్ని ఆటోలో స్టేషన్‌కి తీసుకొచ్చి దిగబెట్టారు. రైలు కదిలే దాకా వుండి మరీ వెళ్లారు. రైలు బయల్దేరింది. మర్నాడు హైద్రాబాదు చేరింది రైలు.

ఆమెగారు ఇంటికి చేరేసరికి, గుమ్మంలోనే ఆవిడ వియ్యపురాలు ప్రత్యక్షమైంది. ఆమెగారు వచ్చి నాలుగు రోజులైందట! ఈవిడ వచ్చిం తర్వాతనే వెళ్దామని ఆగిపోయిందట!

ఆ మర్నాడు ఆ వియ్యపురాలు మదరాస్ బయల్దేరుతోందిట!

ఆ రాత్రి-

ఆమె భర్తనుపిలిచి, రహస్యంగా నన్ను చూపించింది.

"ఏమండీ! ఈ చీర ఇచ్చేద్దాం. మళ్లీ ఏం కొంటాం? అసలే ఖర్చుల్లో వున్నాం. పిల్లల స్కూలు ఫీజులూ ఆవీను. దీని మీద ఈ చీటీ తగిలించండి" అని 170/- అని వున్న ఓపాత 'ఖరీదు చీటీ' యిచ్చింది. ఆయన దాని ని తగిలించి కుట్టేశాడు. ఆ విధంగా నా విలువ పెరిగింది.

మర్నాడు ఆమె గారికి నన్ను ఇచ్చారు. ఆమెతో పాటు నేనూ మదరాస్ చేరాను.

నన్ను చూసిన ఆమె కోడలు-

"అబ్బ! 170 రూపాయలే! చాలా ఖరీదైన చీర పెట్టారే!" అని ఆశ్చర్యపోయింది.

"కాని ఏం లాభం? ఈ తెల్ల చీరలు నేను రెండు సార్లు కట్టాను. ఇప్పుడింకోటి నలుగుతోంది కూడాను. సర్లే! ఎవరైనా రాకపోతారా- దీన్ని ఒదిలించుకో లేకపోతానా?" అని నన్ను తన పాత చీరల అడుగున పడేసింది ఆ అత్తగారు. నా సంగతే మర్చిపోయారు.

నేను మాత్రం ఆ పాత చీరలతో వుండలేక పోయాను. ఇంకా ఎంతకాలం వుండాలో! ఊళ్లు మారాను. రాష్ట్రాలు మారాను. అయినా ఎవ్వరూ నన్ను కట్టుకోడం లేదు. "నా బతుకిలాగే ఈ పాతబట్టల అడుగున అంతం కావల్సిందేనా?" అని బాధపడ్డాను. ఎవ్వరికీ వుపయోగపడ్డంలేదు. నేనింత పనికిరాని దాన్నా? అంత పనికి రానిదాన్న నుకున్నపుడు, నన్ను ఏ స్టీలుగిన్నెలవాడికేనా యిచ్చేసి, ఏదన్నా గిన్నె కొనుక్కోవచ్చుగా! అదీ చెయ్యడంలేదు.

ఇంతలో ఆమె అన్నగారి భార్య వచ్చింది బెంగుళూరు నించి. ఆమెకు నన్ను యిస్తారేమో, బెంగుళూరు చూడొచ్చు అనుకున్నాను. కాని నన్ను ఆమెకు ఇవ్వలేదు.

ఆనాడు రాత్రి ఆ దంపతు లిద్దరూ గుసగుసలాడు కుంటు న్నారు. అప్పుడు తెల్సింది అసలు కారణం - ఆమెగారు వీళ్లకు ఎప్పుడూ ఒక్క రవికల గుడ్డ కూడా పెట్టలేదట! అలాంటి ఆమెకు చీర ఎందుకు పెట్టాలి? ఏం అఖ్ఖర్లేదు. బొట్టు పెట్టి సాగనంపితే చాలను




కున్నారు. అంచేత నేను బెంగుళూరు చూడ్డం తప్పిపోయింది. అందుకు నాకు కొంచెం బాధగానే వున్నా, నన్నెవరూ కట్టుకోడం లేదనే బాధలో ఈబాధ తెలియలేదు.

ఆ పాతచీరల అడుగున అలా మూణ్ణెళ్లు పడి వున్నాను. ఆ బీరువా తలుపు కూడా తీసేవారు కాదు. ఇంతలో ఆమె పిన్నిగారు వచ్చింది ఢిల్లీ నించి, ఆమెకు నన్నిస్తారని ఆశ పడ్డాను. కాని ఓ రోజు మధ్యాహ్నం - ఆ పిన్నిగారు నిద్దరలేచిం తర్వాత, టిఫిను తిని, కాఫీ తాగేసి సావకాశంగా కాళ్లు బార్లా చాపుకూ్కుని - మా అమ్మగారితో చెప్పింది-

"ఇదిగో! సీతా! రాకరాక వచ్చానని నాకు చీర పెట్టాలనుకుంటున్నారేమో, అలాంటివేమీ పెట్టుకోకు. తెల్సిందా?... నువ్వు పెట్టదల్చుకున్న చీర ఖరీదు నాకు రొఖంగా యిచ్చేస్తే, ఏదన్నా స్టీలు సామాను కొనుక్కుని మా చిన్నాడికి పట్టుకెళ్తాను. వాడిదీ కొత్త కాపురం - సామాన్లేమీ ఇంకా అమర్చలేదు-" అంది.

మా అమ్మగారికి ఒప్పుకోక తప్పలేదు, నాకు విముక్తి దొరకలేదు. ఏవిటో, నాకు మదరాస్ ఒదిలి పోవాలనే కోరిక మరీ ఎక్కువయింది.

మరో మూన్నెళ్ల తర్వాత ఆమెకు చాలా దగ్గర బంధువట- తిరపతినించి వచ్చింది. ఆమెది అసలు హైద్రాబాదే- 'ఎలాగూ తిరపతిదాకా వచ్చాంకదా' - మదరాస్‌లో ఈవిణ్ణి చూసి పోదామని వచ్చిందట - నాలుగురోజులపాటు కావలసినవన్నీ అడిగి చేయించుకుని తిన్న తర్వాత -

"సీతా! ఇహనే వెళ్తానే - మీ ఆయనకి చెప్పి - ఓ టిక్కట్టు తెప్పించు. సెకండుక్లాసు చాలు' అంది. మా అమ్మగారు భర్తకు చెప్పింది. ఆయన సాయంత్రం ఆఫీస్‌నించి రాగానే -

"పదిహేను రోజుల దాకా రైళ్లకి రిజర్వేషన్ లేదు. సమ్మర్ కదా!" అన్నారు.

"అమ్మో! పదిహేను రోజులే. నే వుండలేనమ్మా - వూరగాయలూ అవీ పెట్టుకోవాలి. ... పోనీ బస్సుకి దొరుకుతాయేమో చూడుబాబూ, బస్సులో వెళ్ళిపోతా. ఒక్క రాత్రి కళ్ళుమూసుకు ఓపికపడితే, తెల్లారేసరికి హైద్రాబాదులో వుంటాను" అంది.

ఆయన ఆ సాయంత్రమే బస్సు టిక్కట్టు తెచ్చారు. మూడు రోజుల తర్వాతకి -

ఆమెగారు వెళ్లాల్సిన రోజు వచ్చింది.

ఆ వుదయమే ఆమెగారు తన సామానంతా సర్దుకుంది. ఓ సూటుకేసు, చేతి సంచీ, మంచి నీళ్ళ బాటిలూ తప్ప ఏమీ లేవు. ఆ సూటుకేసు చాలా కూరుకు పోయి వుంది.

మా అమ్మగారు ఓ కాగితం సంచీలో నన్ను పెట్టి, ఆమెకి యిచ్చారు. ఆమెగారు ఆ సంచీని తన చేతి సంచీలో పెట్టుకుంది. ఆమెను మా అయ్యగారే, బస్సు స్టాండుకు తీసుకువెళ్లారు. పక్క సీట్లోవున్న లావుపాటి ఆమెకు ఈవిడని చూసుకోమని చెప్పారు.

"అయ్యో! ఎంతమాట! ఒక వూరి వాళ్లం అయిం తర్వాత ఆ మాత్రం ఒకరికొకరు ఇదిగా వుండకపోతే ఎలా?" అంది గాని, తాను ఆక్రమించుకున్న ఒకటిన్నర సీటు మాత్రం ఖాళీచేయలేదు. ఈవిడ మంచినీళ్ల బాటిలు తీసుకుని పూర్తిగా తాగేసింది. ఆయన మళ్లీ ఆ బాటిలు నింపి తెచ్చి యిచ్చారు. బస్సు కదిలి వెళ్ళేదాకా వుండి, ఆయన వెళ్లిపోయారు.

బస్సు బయల్దేరింది. తిరపతి, కడప, నంద్యాలలో ఆగింది.

నంద్యాల దాటింతర్వాత వున్నట్టుండి బస్సు ఆగిపోయింది. అంతలోనే నలుగురు గూండాలు

తుపాకీలు పుచ్చుకు బస్సులోకి వచ్చారు. ఒకతను జోలి పట్టాడు.

"ఊ - తెండి" అని గద్దించారు.

ప్యాసింజర్లంతా - భక్తిగా యధాశక్తి తమతమ జేబుల్లోనూ, పర్సుల్లోనూ వున్నదంతా ఆ జోలిలో వేస్తున్నారు. వాళ్ళు మా అమ్మగారి దగ్గరకు వచ్చారు.

"నా దగ్గరేం లేవు నాయనా - అన్నీ ఆయనతోనే పోయాయి - కావాలంటే, ఈ సంచీలో ఓ నేత చీర వుంది కొత్తది - కావాలంటే అది పట్టుకెళ్ళండి. పర్సులో ఇరవై రూపాయలున్నాయి. అవి నాకు ఆటోక్కావాలి." అని బతిమాలింది. వాళ్ళు ఆ పర్సులోంచి పదిహేను రూపాయలు తీసుకుని పర్సూ, అయిదురూపాయలూ ఆమెకు ఇచ్చేశారు. ఆమె పక్కనున్న ఆవిడ నగలు తియ్యలేక తియ్యలేక తీస్తోంది. ఆమెను గమనించిన కండక్టర్.

"తియ్యవమ్మా తొందరగా, అసలే బస్సు లేటు" అని అరిచాడు.

ఆమె నగలన్నీ తీసి జోలిలోపడేసింది. తాళి బొట్టు మాత్రం వదిలేశారు.

. రైట్! రైటో అని అరిచారు. బస్సు తలుపు దభాలున మూసేస్తూ .

బస్సు బయల్దేరింది - మెల్లగా వేగం పుంజుకుంది.

ఆ రాత్రి బస్సును ఎవ్వరూ ఆపనూ లేదు. తానుగా ఆగనూ లేదు. బస్సులో అంతా కునికిపాట్లు పడుతున్నారు. కండక్టర్ మాత్రం బీడీ తర్వాత బీడీ కాలుస్తూ, జాగారం చేస్తున్నాడు.

తెల తెల వారబోతోంది. ఏదో కాలవ కన బడింది అక్కడ బస్సు ఆపుచేశాడు.

"అంతా దిగండి. మొగాళ్ళు కుడి పక్కకి ఆడంగులు ఎడంపక్కకి అరగంట టైం, అంతే వెంటనే బైల్దేరతాం" అని ఆజ్ఞాపించాడు.

అంతా బిలబిలా దిగారు. కండక్టర్ చెప్పినట్టుగానే ఎవరి పక్కకు వారు వెళ్ళారు.

నన్ను, నేవున్న సంచీని మాత్రం సీట్లోవుంచి వెళ్ళింది మా అమ్మగారు.

అరగంట అవగానే, కండక్టర్ ఈలవేశాడు. జనం అంతా ఆడావిడిగావస్తున్నారు.

మా అమ్మగారు మెడలో గొలుసు, చేతులకి గాజులూ పెట్టుకుని వచ్చింది. వాటిని అంతకు ముందు ఎక్కడ దాచుకుందో! పక్కనున్న ఆవిడను మా అమ్మగారు అడిగింది-

"ఏవండీ! రోజులెలావున్నాయో మాశారుగా అన్ని నగలు పెట్టుకువస్తారా?"

"నా మంగళసూత్రం తప్ప మిగతావన్నీ గిల్టు నగలే" అంది ఆవిడ నిశ్చింతగా, ఇది గమనించిన ఓ పోకిరీ కుర్రాడు-

"దొంగలను మించిన దొంగలు" అన్నాడు.

• • •

బస్సు హైద్రాబాద్ చేరింది. మా అమ్మగారి కోసం వాళ్ళ అబ్బాయి స్కూటర్ తీసుకుని బస్‌స్టాండుకు వచ్చాడు. మేమంతా ఆ స్కూటర్ మీద వెళ్ళాం.

వారి ఇల్లు చిన్నదైనా బావుంది. కొడుకులూ, కోడళ్ళు, మనవలూ - ఇల్లు కళకళలాడుతూ వుంది. మేం గుమ్మంలోకి వెళ్ళేసరికి, వారికి చాలా దూరపు బంధువులు - దంపతులు ఎదురొచ్చారు.

"రావే లక్ష్మి! వచ్చేశావూ! నిన్ను చూడ్డం పడదేమో అనుకున్నాం. ఎల్లుండి గౌతమికి వెళ్ళిపోతున్నాం" అన్నారు.

"ఎన్నాళ్ళయింది - మిమ్మల్ని చూసి" అని మా అమ్మగారు ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు.

అంతా హాల్లో కూచుని కబుర్లు చెప్పుకుంటూ వుంటే పెద్ద కోడలు కాఫీ తెచ్చింది. ఆ తర్వాత అంతా స్నానాలకు లేచారు.

ఆ రోజు మధ్యాహ్నం - ఆ దంపతులు తమ ఉత్తరదేశయాత్ర విశేషాలు చెప్పారు ఏఏ వూళ్ళు తిరిగారో ఎక్కడెక్కడ చుట్టాల యింట్లో దిగారో, ఎవరెవరు వారిని ఆదరించి అభిమానంగా కొత్త బట్టలుపెట్టారో చెబుతూ, ఆ బట్టలన్నీ వివరంగా చూపించారు.

ఇదంతా గమనించిన వారి పెద్ద కోడలు, రహస్యంగా మా అమ్మగారితో చెప్పింది

"అత్తయ్యా! మనం కూడా వాళ్ళకి బట్టలు పెట్టమని చెప్పడమేగా అది!" అంది.

"అలాగే వుంది వరస చూస్తే - నా దగ్గర ఓ నేత చీర వుంది, అబ్బాయిని ఓ పంచె, తువ్వాలూ తెమ్మను - అవి పెట్టి పంపేద్దాం" అని చెప్పారు.

ఆ రాత్రికి పంచె, తువ్వాలు వచ్చాయి.

వారు వెళ్ళే రోజున నన్ను ఆమెకిచ్చి, పంచె తువ్వాలూ ఆయనకిచ్చి సాగనంపారు. ఆ దంపతులు బయల్దేరారు. గౌతమీ రాజమండ్రి చేరేసరికి తెల్లవారింది. మేం దిగడానికి ముందు మా చెల్లెలు కనబడింది. బాగా వెలిసిపోయింది. పోల్చుకోడానికే వీల్లేకుండా వుంది. అక్కడక్కడ కొంచెం చిరుగులు కూడా వున్నాయి. ఏడాది అయింది కదా! సరిగ్గా వుతికి, గంజి పెట్టి, జాగ్రత్తగా ఇస్త్రీ చేసుకుంటే బాగుంటుంది. అలాంటి శ్రద్ధ ఏమీ వున్నట్టు లేదు. బాగా పాతపడిపోయింది. నేను పలకరించేలోపున దాన్ని కట్టుకున్న ఆవిడ దిగి వెళ్ళిపోయింది. నేను ప్లాట్‌ఫారానికి ఇవతల పక్కన వున్నాను గనక మాట్లాడలేకపోయాను.

ఆ దంపతుల్ని తీసుకు వెళ్ళడానికి వారి పెద్ద అబ్బాయి వచ్చాడు. ఆయనే సామానంతా దింపి, ఆటో మాట్లాడి ఇంటికి తీసుకువెళ్ళారు. ఇంటికి చేరగానే పెట్టెలు తెరిచి కొత్తబట్టలు తీసి బయట పెట్టారు. మొత్తం 8 చీరలు 8 పంచాలు, 4 కండువాలు 4 తువ్వాళ్ళూ వున్నాయి.

"ఏం చేసుకుంటాంరా ఇవన్నీ? ఏవిటో, వాళ్ళ ప్రేమ అలాంటిది అంతా బట్టలు పెట్టారు." అంతా సంతోషంగా విచారించారు.

"ఏం పరవాలేదు నాన్నా! 'చేనేత వస్త్రాలయ' అని పోయిన సంవత్సరం ప్రారంభించారే, వాళ్ళు వార్షికోత్సవం జరుపుతున్నారు. ఇలాంటి కొత్త బట్టలు తగ్గింపు ధరలకి కొంటారట! వాళ్ళ దగ్గరున్న 'సింథటిక్' చీరలు మనకి ఇస్తారట! అమ్మ ఎలాగూ నేత బట్టలు కట్టదు-" అని సలహా యిచ్చాడు.

"అవున్రా బాగానే వుంది ఐడియా ర సాయంత్రమే వెళ్ళి మార్చేద్దాం" అన్నారు తండ్రి గారు.

ఆ సాయంత్రమే నన్ను, మిగతా వాళ్ళనీ ఆ చేనేత వస్త్రాలయకు తీసుకు వెళ్ళారు. ఆ ఎనిమిది చీరలూ, పంచెలూ, తువ్వాళ్ళూ, కండువాలూ ఇచ్చేసి పైగా కొంత పైకం ఇచ్చి, ఆరు చీరలు తీసుకుని వాళ్ళు వెళ్ళిపోయారు.

నన్ను పాత బీరువాలో పెట్టలేదు. ఇనపరాక్‌లో పెట్టారు. కాని, నా అంతస్తు పెరిగింది. మేడమీద పెట్టారు. కిటికీ తెరిస్తే, పవిత్ర గోదావరి నది కనబడుతుంది. వేకువ జామున పుష్కర రేవులోంచి భక్తిగీతాలు వినబడుతూ వుంటాయి. ఇంతకన్న నేను కోరుకునేది ఏముంటుంది! రైల్లో కనబడ్డ మా చెల్లెలు జీవితం కన్న నా జీవితమే నయ మనుకున్నాను. ఎవ్వరూ నన్ను కొనకపోయినా, ఎవ్వరూ నన్ను కట్టుకోకపోయినా, నేను నిత్యనూతనంగానే వుంటున్నాను కదా! ఆ సంతోషంతోనే కాలక్షేపం చేస్తున్నా. •

## విరిగిన పాలతో...

పాలు విరిగితే పారబోయకండి! ఏమీ చేయా అంటే-

1. ఇష్టమైనవారు విరిగిన పాలలో చెక్కర వేసుకుని జున్నులా తినొచ్చు.
2. తోడుపెడితే మామూలు పెరుగులాగే ఉంటుంది.
3. ఒకరోజు తోడు వేసి, పులియపెడితే రెండవ రోజు చిలికి, శనగపిండి కలిపి, మజ్జిగ పులుసు చేసుకోవచ్చు.
4. విరుగుడు అంతా ఓడ్చి, గుడ్డలోనైనా లేక వడగట్టే పాత్ర మీదైనా పోసి నీరు తీసి, గిన్నెలో వేసి చక్కర, ఏలక పొడి కలిపి పొయ్యి మీద పెట్టి కలియ తీస్తే 'కలకండ్ స్వీటో తయారు అవుతుంది.
5. ఈ విరుగుడు ముద్దలోనే కొంచెం బొంబాయిరవ్వ కలిపి ఒకగంట నానబెట్టి, ఉండలు చేయాలి. ఈ ఉండల్ని విరుగు నీళ్ళలో చక్కెర కలిపి కొంచెం పాకంలా తయారు చేసి, అందులో 5 నిముషాలు ఉడికించాలి. అప్పుడు 'రసగుల్లా' అవుతుంది. ఇందులో కాస్త రోస్ వాటర్ వేస్తే మంచి సువాసన వస్తుంది.
6. ఎండా కాలంలోనైతే విరుగు నీళ్ళలో ఉప్పువేసి తాగితే సేద తీరినట్లు ఉంటుంది.

**పి.విజయలక్ష్మి మురళీధర్**
**హైద్రాబాద్.**